APTEL /25/A2478

# క్రైం కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 39 గుంటూరు, ఆదివారం 19- 10 - 2025 పేజీలు : 4 వెల. 2 /-

రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349



# వడ్డెర్లకు వరం

- అవసరమైన విధివిధానాలు రూపొందించండి.. వచ్చే క్యాబినెట్‌కు ప్రతిపాదనలు అందించాలి
- గనుల శాఖకు సీఎం చంద్రబాబు ఆదేశం
- మరో ఎన్నికల హామీ నెరవేర్చేందుకు చర్యలు
- ఉచిత ఇసుకపై ముఖ్యమంత్రి ఆరా
- గత అక్రమాలపై మరోసారి శాస్త్రీయ పరిశీలన
- శాటిలైట్ చిత్రాల ఆధారంగా తవ్వకాల అంచనా

**అమరావతి, 18 క్రైమ్ కౌంటర్ న్యూస్ :** రాష్ట్రంలో వడ్డెర్లకు మైనింగ్ లీజులు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు అవసరమైన విధివిధానాలను వెంటనే రూపొం దించాలని గనుల శాఖను ముఖ్య మంత్రి చంద్రబాబు ఆదేశించారు. వచ్చే మంత్రి వర్గ సమావేశానికి ఈ ప్రతిపాదనలు అందించాలని సూచించారు. శుక్రవారం సచివాలయంలో గనుల శాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. మంత్రి కొల్లు రవీంద్ర, ముఖ్యకార్యదర్శి ముఖేశ్ కుమార్ మీనా, ఇన్‌చార్జి కమిషనర్ ప్రవీణ్‌కుమార్, ఆర్టీజీఎస్ అధికారులు సమీక్షలో పాల్గొన్నారు. వడ్డెర్లకు రోడ్‌మెటల్, ఇతర గనుల లీజులు కేటాయిస్తామని ఎన్నికల సమయంలో తెలుగుదేశం నేతృత్వంలోని కూటమి హామీ ఇచ్చింది. ఈ నేపథ్యంలో ఈ హామీని కార్యరూపంలోకి తీసుకొచ్చేందుకు తక్షణమే చర్యలు తీసుకో వాలని లోగడనే ప్రభుత్వం గనుల శాఖను ఆదేశించింది. ఈ దిశగా కొన్ని ప్రతిపాదనలు సిద్ధం చేసింది. అందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కొన్ని సవరణలు సూచించినట్లు తెలిసింది. వడ్డెర్లు, వారి నేతృత్వంలోని సొసైటీలకు 15 శాతం మేర గనుల లీజులు కేటాయించేలా విధానం రూపొందించాలని సీఎం ఆదేశించారు. వెనకబడిన వర్గాలకు చెందిన వడ్డెర్లకు ఆర్థిక ప్రయోజ నాలు దక్కేలా లీజు విధానం రూపొందించాలని సూచించారు. లీజు సీన రేజీ, ప్రీమియం మొత్తంలో 50 శాతం రాయితీ ఇవ్వాలని శాఖ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

**ఖనిజాల విలువ అంచనా వేయండి**

రాష్ట్రంలో భారీ, మధ్య, సూక్ష్మ ఖనిజాల విలువను అంచనా వేయాలని సీఎం ఆదేశించారు. ఒడిశా ప్రభుత్వం ఏటా గనుల నుంచే 30 వేల కోట్ల ఆదాయం తీసుకుంటోందని, ఏపీలోనూ సాధించేలా కార్యాచరణ రూపొందించాలని అన్నారు. ఖనిజాల తవ్వకంతో పాటు వాటి విలువ ఆధారిత ఉత్పత్తుల ద్వారా ఆదాయం తీసుకొచ్చే మార్గాలనూ అన్వేషించాలని సూచించారు. ఉచిత ఇసుక పంపిణీ విధానంపై సీఎం ఆరా తీశారు. వినియోగదారులపై రవాణా భారం ఉండకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుక తవ్వకాల పరిశీలన, పర్యవేక్షణ కోసం డ్రోన్ సేవలను ఉపయోగించుకోవాలని సూచించారు. గత ప్రభుత్వంలో ఇసుక అక్రమ తవ్వకాలపై మరోసారి శాస్త్రీయ పరిశీలన చేయాలని సీఎం ఆదేశించినట్లు తెలిసింది. ఇసుక కేసులో పిటిషనర్ నాగేంద్ర లేవనెత్తిన నష్టం అంచనాకు, ప్రభుత్వం ఇచ్చిన నివేదికలోని అంశాలకు పొంతన కుదరడం లేదు. ఈ నేపథ్యంలో పిటిషనర్ అఫిడవిట్‌లో పేర్కొన్న అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని సుప్రీం కోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ నేపథ్యంలో మరోసారి ఏపీ స్పేస్ అప్లికేషన్ సెంటర్ (ఏపీఎసఏఎస్) ద్వారా శాటిలైట్ చిత్రాల ఆధారంగా ఇసుక తవ్వకాలను పరిశీలన చేయించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది.

## ఆస్ట్రేలియా పర్యటనకు మంత్రి లోకేష్..

# ఎన్ని రోజులంటే



**అమరావతి, 18 క్రైమ్ కౌంటర్ న్యూస్ :** అక్టోబర్ 18: ఏపీ విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆస్ట్రేలియాలో పర్యటించనున్నారు. ఈనెల 19 నుంచి 24 వరకు ఆరు రోజులపాటు ఆస్ట్రేలియాలో లోకేష్ పర్యటిస్తారు. ఈ మేరకు మంత్రి ఆస్ట్రేలియా పర్యటన షెడ్యూల్ ఖరా రైంది. ఇందులో భాగంగా ఆస్ట్రేలియా వర్సిటీల్లో అధునాతన బోధనా పద్ధతులపై అధ్యయనం చేయనున్నారు మంత్రి. సీఐఐ పార్ట్‌నర్ షిప్ సమ్మిట్ విజయవంతంపై రోడ్ షోలకు మంత్రి లోకేష్ హాజరుకానున్నారు. కాగా.. ఏపీకి భారీ పెట్టుబడులను తీసుకురావడమే లక్ష్యంగా మంత్రి లోకేష్ ఇప్పటికే వివిధ దేశాల్లో పర్యటించిన విషయం తెలిసిందే. ఆయా పర్యటనలు విజయవంతమై అనేక కీలక పెట్టుబడులను రాష్ట్రానికి తీసువచ్చారు. తాజాగా ఇప్పుడు ఆస్ట్రేలియాలో మంత్రి లోకేష్ పర్యటించనున్నారు. రేపటి (ఆదివారం) నుంచే ఈ పర్యటన కొనసాగనుంది. ఆస్ట్రేలియా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే స్పెషల్ విజిట్స్ ప్రోగ్రామ్‌లో పాల్గొనాలని లోకేష్‌కు ఢిల్లీలోని ఆస్ట్రేలియా హైకమిషనర్ ఫిలిప్ గ్రీన్ ప్రత్యేక ఆహ్వాన లేఖను పంపిన విషయం తెలిసిందే.

మానవ వనరులు, సాంకేతిక, ఆర్థికాభివృద్ధి రంగాల్లో మంత్రి లోకేష్ నాయకత్వాన్ని ప్రశంసించిన ఆస్ట్రేలియా ప్రభుత్వం ఈ మేరకు ఎస్‌వీపీలో భాగస్వామ్యం కావాలని ఆహ్వాన లేఖలో పేర్కొంది. ఈ క్రమంలో రేపటి నుంచి ఈనెల 24 వరకు ఆ దేశానికి వెళ్లి మంత్రి లోకేష్ పర్యటించనున్నారు. మరోవైపు విశాఖ వేదికగా వచ్చే నెల (నవంబర్) 14, 15 తేదీల్లో సీఐఐ సదస్సు జరుగనుంది. ఈ సదస్సులో పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా సిడ్నీ, మెల్‌బోర్న్‌లలో మంత్రి లోకేష్ రోడ్ షోలను నిర్వహించనున్నట్లు తెలుస్తోంది.

# వైసీపీవి అన్నీ కలలే..


## త్వరలోనే వాస్తవాలు బయటకు

**విజయవాడ, అక్టోబర్ 18 క్రైమ్ కౌంటర్ న్యూస్ :** సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిపై ప్రపంచ వ్యాప్తంగా చర్చ జరుగుతోందని మంత్రి పార్థసారథి అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. గోబెల్స్ సిగ్గుపడేలా అభివృద్ధి జరుగుతోందన్నారు. వైసీపీ అసత్య ఆరోపణలు చేస్తోందని మండిపడ్డారు. గత ఐదేళ్లు ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారని... ప్రజలు ఎలా బుద్ధి చెప్పారో ఎన్నికల్లో చూశామన్నారు మంత్రి. మద్యం కుంభకోణాల్లో వాస్తవాలు బయటపడుతున్నాయని.. దీనితో కల్తీ మద్యం పేరిట డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. నాటి వైసీపీ పాలనలో మద్యంలో కూడా హానికర పదార్థాలు ఉన్నాయని రిపోర్ట్ వచ్చిందని వెల్లడించారు. అయితే ఈరోజు మద్యం పరీక్షల్లో హానికర పదార్థాలు లేవని రిపోర్ట్ వచ్చిందని.. అది కూటమి ప్రభుత్వ నిష్పక్ష ధోరణి అని చెప్పుకొచ్చారు. కల్తీ మద్యంపై ఉక్కుపాదం మోపుతున్నామని తెలిపారు. టీడీపీ నేతలున్నా పార్టీ నుంచి ఇప్పటికే సస్పెండ్ చేశామని అన్నారు. కల్తీ మద్యాన్ని అరికట్టాలని ప్రభుత్వ సురక్ష యాప్ తీసుకొచ్చిందని తెలిపారు. యాప్ ద్వారా హోలో గ్రామ్ నుంచి సమాచారం తెలుసుకోవచ్చని.. దీనిపై తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. వైసీపీ హయాంలో స్కూటర్స్‌లో మద్యం డోర్ డెలివరీ చేశారని.. నేడు నేతి బీరకాయ మాటలు చెప్పటం హాస్యాస్పదమంటూ ఎద్దేవా చేశారు. డిజిటల్ పేమెంట్స్ కే ఎక్కువ ప్రాధాన్యత అని తేల్చిచెప్పారు.



ప్రభుత్వ అధికారులతో తాము మద్యం అమ్మడం లేదని స్పష్టం చేశారు. తక్కువ ధరకు లిక్కర్‌ను అన్ని నియోజకవర్గాల్లో అందిస్తున్నామని అన్నారు. బార్లలో 15 శాతం ఎక్కువ ట్యాక్స్‌తో లిక్కర్ అమ్మే దానిపై కమిటీ వేయనున్నట్లు తెలిపారు. పీపీ విధానంపై వైసీపీకి చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీలో మాట్లాడేవారన్నారు. చంద్రబాబు నాయకత్వంలో కుంభకోణాలు లేకుండా పాలన సాగుతోందన్నారు. తక్కువ ధరకు నాణ్యమైన మద్యాన్ని అందిస్తున్నామని చెప్పారు. అధికారుల మనోధైర్యం దెబ్బ తీసేలా వైసీపీ ప్రవర్తిస్తోందని విమర్శించారు. చట్టపరంగా పని చేసే అధికారులకు అండగా ప్రభుత్వం ఉంటుందని తెలిపారు. వైసీపీ అధికారంలోకి వస్తామని కలలు కంటోందని ఎద్దేవా చేశారు. దళిత, బడుగు వర్గాల అధికారులే టార్గెట్‌గా వైసీపీ వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిట్ త్వరలో కల్తీ మద్యంపై వాస్తవాలు బహిర్గతం చేస్తుందని మంత్రి పార్థసారథి పేర్కొన్నారు.

## ఉద్యోగులకు డీఏ ఇస్తాం..




**అమరావతి, 18 క్రైమ్ కౌంటర్ న్యూస్ :** ఉద్యోగులు, ఉద్యోగ సంఘాలు రాష్ట్ర అభివృద్ధిలో ప్రధాన భాగస్వాములని, ఉద్యోగుల బాగోగులు

2 లో

# నిధుల కొరత వాస్తవమే.. అయినప్పటికీ:

**విజయవాడ, అక్టోబర్ 18 క్రైమ్ కౌంటర్ న్యూస్ :** నగరంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..తూర్పు నియోజకవర్గంలో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొనటం జరిగిందని.. ఈ కార్యక్రమాన్ని 2014లో సీఎం చంద్రబాబు ప్రారంభించినట్లు గుర్తుచేశారు. పీఎం మోదీ ఏ నిబంధనలు అయితే పెట్టారో అవే స్వచ్ఛాంధ్రలో ఉన్నాయని తెలిపారు. ప్రతి నెల 3వ శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ఉంటుందని.. ప్రతి నెల ఒక థీమ్‌తో ముందుకు వెళ్తున్నామన్నారు. కాలుష్య నివారణ , సోలార్, గ్రీన్ ఎనర్జీ,



సూర్య ఘర్ వంటి వాటిపై అవగాహన కల్పించడం జరుగుతుందని వెల్లడించారు. సూర్య ఘర్‌లో ప్రతి ఒక్కరికి సబ్సిడీ ఉంటుందని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీలకు పూర్తి స్థాయిలో సబ్సీడీ అందిస్తున్నామని తెలిపారు. డ్రైనేజ్ వాటర్‌ను కాల్వలోకి మళ్ళించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. 2014, 2019 లో అనేక స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు చేపట్టామని.. కానీ 2019, 2024 మధ్య స్వచ్ఛాంధ్రను పక్కన పెట్టారని మండిపడ్డారు. మళ్ళీ 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తిరిగి స్వచ్ఛాంధ్రను పట్టాలు ఎక్కించడం జరిగిందన్నారు. మున్సిపలిటీలో లైట్స్, రోడ్డుపై దృష్టిపెట్టామని చెప్పారు. నిధుల కొరత ఉన్న మాట వాస్తవమని.. గత ప్రభుత్వం చేసిన 10 లక్షల కోట్ల అప్పులు ఉన్నందున కొంత ఇబ్బంది ఉందన్నారు. అన్నింటినీ అధిగమిస్తూ ముందుకు వెళుతున్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణతో పాటు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు పాల్గొన్నారు.

# జగన్ దెబ్బకు..నీటి లెక్కలు హుష్‌కాకి



**అమరావతి, 18 క్రైమ్ కౌంటర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి దెబ్బకు రాష్ట్రంలోని ప్రధాన జలాశయాలు, మధ్యతరహా ప్రాజెక్టులు, చిన్నతరహా నీటి వనరులు, చెరువులు, భూగర్భజలాల లెక్కలన్నీ 'హుష్‌కాకి'లా ఎగిరిపోయాయని జల వనరుల నిపుణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. 2014-19 మధ్య కాలంలో రాష్ట్రంలోని జల వనరులన్నింటిలోనూ నీటి నిల్వలను లెక్కించే పరికరాలను ఏర్పాటు చేశారు. సహజంగా ఈ లెక్కలను జల వనరుల శాఖ తీస్తుందని అందరూ భావిస్తారు. కానీ జిల్లాల్లో వర్షపాతం, ప్రాజెక్టుల్లో నీటి నిల్వల లెక్కలను ప్రణాళికా విభాగం రోజువారీ సేకరిస్తుంది. దీనిని ప్రణాళికా శాఖ పరిధిలోని రాష్ట్రాభివృద్ధి సంస్థకు పంపుతారు. 2015లో రాష్ట్రంలోని జల వనరుల్లో నీటి నిల్వలు, యాజమాన్య విధానాల అమలుపై ప్రణాళికా శాఖ ప్రత్యేక కార్యచరణ చేపట్టింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో 1,710

2 లో

# జగన్ దెబ్బకు..నీటి లెక్కలు హుష్‌కాకి

చోట్ల భూగర్భజలాల నిల్వలను తెలుసుకునేందుకు ఫిజియోమీటర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. 1,325 చోట్ల బిగించింది. అదేవిధంగా 108 చిన్న మధ్యతరహా జలాశయాల్లో 76 చోట్ల వాటర్ గేజ్‌లను ఏర్పాటు చేశారు. ఇవన్నీ 2019దాకా బాగానే పనిచేశాయి. జలాలపై ఎప్పటికప్పుడు గణాంకాలు అందించేవి. కానీ 2019లో వచ్చిన జగన్ ప్రభుత్వం నీటి లెక్కల సంగతి పక్కన పడేసింది. నీటి లెక్కల గణాంకాలను లెక్కించే బాధ్యత చేపట్టిన కాంట్రాక్టు సంస్థకు చెల్లింపులనూ నిలిపివేసింది. 2022లో ఈ కాంట్రాక్టు గడువు ముగిసింది. సదరు సంస్థ కాలపరిమితినీ పొడిగించలేదు. కొత్తగా టెండర్లనూ పిలవలేదు.దీంతో.. రాష్ట్రంలోని ప్రధాన జలాశయాలు మొదలుకొని భూగర్భజలాల నిల్వల దాకా రోజువారీ సమాచారం సేకరించడం నిలిచిపోయింది. 431 చోట్ల ఆటోమేటిక్ గ్రౌండ్ వాటర్ లెవల్ గణాంకాలను తీయాల్సి ఉన్నా.. మాన్యువల్‌గా సేకరిస్తున్నారు. రాష్ట్రంలో నీటి లెక్కలను సాంకేతికంగా తీసేందుకు అవసరమైన వ్యవస్థ 2022లోనే ఆగిపోవడం.. జగన్ ప్రభుత్వం దానిని నిర్లక్ష్యం చేయడంతో.. జలాశయాలకు వచ్చే వరద.. భూగర్భంలో ఉంటే జలాల లెక్కలన్నీ ఊహాతీతంగా మారిపోయాయని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల వరదలపై వాస్తవ నివేదికలు రావడంలేదని అంటున్నారు. రాష్ట్రంలో నీటి లెక్కలను రియల్ టైమ్‌లో ఉంచాలంటూ రియల్‌టైమ్ గవర్నెన్స్ (ఆర్‌టీజీఎస్) సమీక్షల్లో జల వనరుల శాఖను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశిస్తున్నారు. అయితే.. జలాల గణాంక నిర్వహణ బాధ్యతలను ప్రణాళికా శాఖ చూస్తుండడం, జలాశయాల వద్ద ఫిజియోమీటర్లు, వాటర్ గేజ్‌లను కూడా అదే ఏర్పాటు చేయడంతో ఈ అంశంలో ఎలా తలదూర్చడమా అని జల వనరుల శాఖ తర్జనభర్జన పడుతోంది. ఇప్పటికే మెజారిటీ ఫిజియోమీటర్లు దెబ్బతిన్నాయి. వాటి స్థానంలో కొత్తవాటిని బిగించాల్సి ఉంది. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జలాశయాలన్నింటి వద్ద ఫిజియోమీటర్లు, భూగర్భజలాల నిల్వలను తెలుసుకునేందుకు ఆటోమేటిక్ గ్రౌండ్‌వాటర్ పరికరాలను కొనుగోలు చేసే బాధ్యతను కొనసాగించాలంటూ ప్రణాళికా శాఖను రియల్‌టైమ్ గవర్నెన్ విభాగం కోరింది. అయితే.. వ్యవస్థను నిర్వహించలేమని ప్రణాళికా శాఖ ఈ మధ్యే చేతులెత్తేసింది. దీంతో.. జలవనరుల శాఖే 1,810 చోట్ల భూగర్భజలాల లెక్కలను తెలుసుకునేందుకు ఆటోమేటిక్ పరికరాలను కొనుగోలు చేసేందుకు సిద్ధమైంది. టెండర్లను కూడా పిలిచింది.

# ఉద్యోగులకు డీఏ ఇస్తాం..

చూడడం తమ భాద్యత అని ఏపీ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఉద్యోగులకు మేలు చేయాలని ఉందని, అయితే అందుకు చాలా సవాళ్లు ఎదురవుతున్నాయని అన్నారు. గత ప్రభుత్వ హయంలో జరిగిన విధ్వంసాన్ని సరిచేయడానికి 15 నెలల సమయం పట్టిందని, గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగులు కూడా బాధితులేని అన్నారు ఉద్యోగులకు 34 వేల కోట్ల రూపాయల బకాయిలు ఉన్నాయని, 4 డీఏలు పెండింగ్ ఉన్నాయని సీఎం అన్నారు. ఉద్యోగులకు ఒక డీఏ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని, వచ్చేనెల (నవంబర్ 1) నుంచి ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఎర్న్డ్ లీవ్ లు 50-50 కింద క్లియర్ చేస్తామని అన్నారు. తమ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ఉద్యోగులకు సకాలంలో జీతాలు, పెన్షన్‌లు ఇచ్చామని, ఎక్కడా ఆలస్యం చేయలేదని గుర్తు చేశారు. ఉద్యోగుల హెల్త్‌కార్డుల సంబంధించిన వ్యవస్థను 60 రోజుల్లోపు స్ట్రీమ్ లైన్ చేస్తామన్నారు. పోలీసులకు రెండు ఇన్‌స్టాల్మెంట్లలో సరెండర్ లీవులు చెల్లిస్తామని, దీనికోసం రూ.105 కోట్లు, రూ.105 కోట్లు చొప్పున రూ.210 కోట్లు జనవరిలోగా అందిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారుఎక్సైజ్‌కు సంబంధించి భవిష్యత్తు ఆదాయంపైనా గత ప్రభుత్వ పెద్దలు అప్పు తెచ్చారని విమర్శించారు. విభజన వల్ల చాలా స్ట్రక్చరల్ చేంజస్ వచ్చాయని, ఉద్యోగులు ఎక్కవ మంది వచ్చారని, ఆదాయం తగ్గిందని పేర్కొన్నారు. ప్రతీ ఉద్యోగీ ఆనందంగా దీపావళి జరుపుకోవాలని, రేపట్నుంచి ఉద్యోగులు మరింత ఉత్సాహంగా పని చేస్తారని ఆశిస్తున్నానని చంద్రబాబు పేర్కొన్నారు. అలాగే సంపద సృష్టి లో రెండో స్థానానికి వచ్చినందుకు ఆనందంగా ఉందని, వచ్చే సంవత్సరం మొదటి స్థానానికి వచ్చేందుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

# అందరి భాగస్వామ్యంతోనే స్వర్ణాంధ్ర సాధన



మార్కాపురం, అక్టోబరు 18 స్వర్ణాంధ్ర సాకారానికి ప్రజలంతా భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛమైన గాలిపై శనివారం పట్టణంలో సైకిల్ ర్యాలీ జరిగింది. దోర్నాల బస్టాండ్ నుంచి కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ డీవీఎస్ నారాయణరావు జెండా ఊపి సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. అందరూ కలిసి పురవీధుల్లో సైకిల్ తొక్కుతూ ర్యాలీలో పాల్గొన్నారు. స్థానిక గడియార స్తంభం వద్ద పారిశుధ్య కార్మికులు, పార్టీ నాయకులు, పుర ప్రజలతో ఎమ్మెల్యే నారాయణరెడ్డి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్‌కు చేరుకుని అక్కడ పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, మెప్మా అధికారి ఎలీషా, మాజీ మున్సిపల్ వైస్‌ఛైర్మన్ షేక్ షెక్షావలి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు పఠాన్ ఇబ్రహీంఖాన్, పార్టీ డాక్టర్ల విభాగం రాష్ట్ర నాయకులు డాక్టర్ షేక్ మౌళాలి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి భాధ్యత – సబ్ కలెక్టర్ త్రివినాగ్

మార్కాపురం రూరల్ : పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని సబ్ కలెక్టర్ త్రివినాగ్ అన్నారు. తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో శనివా రం స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్రలో బబగంగా తహసీల్దార్ చిరంజీవితో కలిసి సబ్‌కలెక్టర్ మొక్కలు నాటారు.

ఎర్రగొండపాలెం రూరల్ : జాతీయ ఉపాధి హామీ పథకంలో ఉన్న కూలీలు, ప్రజలు మొక్కలు నాటాలని ఏపీవో శైలజ, ఐటీడీఏ ఏపీవో నాగేశ్వరరావు అన్నారు. జిల్లా అధికారుల అదేశాల మేరకు శనివారం మండలంలోని నరసాయపాలెం గ్రామ కొండ ప్రాంతాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. మూగ జీవాలకు ఉపయోకరమైన చిం త, మామిడి, సీతాఫలం మొక్కలను నాటారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్‌లు శ్రీనివాసరెడ్డి, రాణి, లక్ష్మణ్, ఫీల్డ్ అసిస్టెంట్ లు వెంకటేష్ యాదవ్, హనుమంతు, సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

తర్లుపాడు : ప్రతి విద్యార్థి తన పుట్టినరోజు నాడు మొక్కలు నాటి పెంచి పెద్దవి చేయాలని పోషించాలని లూథరన్ ఉన్నత పాఠశాల 4లో

# కూటమి పాలనలో అన్ని వర్గాలకూ కష్టాలే

**బిక్కవోలు క్రైం కౌంటర్ అక్టోబర్ 18.** తూర్పుగోదావరి జిల్లా వైయస్ఆర్‌సీపీ అధ్యక్షులు చెల్లుబోయిన వేణు ఆధ్వర్యంలో అనపర్తి నియోజకవర్గం పొలమూరు లో వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు నిరసనగా సంతకాల సేకరణ జరిగింది. ఈ సందర్భంగా జరిగిన రచ్చబండ కార్యక్రమం లో కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలూ కష్టాలు పడుతున్నారని వైయస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. అనపర్తి మండలం పొలమూరు గ్రామంలో మాజీ శాసనసభ్యులు, పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి గారి అధ్యక్షతన శుక్రవారం రాత్రి రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి వేణు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన మంచితో పాటు కూటమి ప్రభుత్వ మోసాన్ని ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం దోచుకోవడానికి, దాచుకోవడానికే పనిచేస్తుందన్నారు. గూగుల్ సంస్థకు రూ.20 వేల కోట్లకు పైగా రాయితీలు ఇచ్చిన చంద్రబాబు.. ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు కేవలం రూ.5 వేల కోట్లు కేటాయించలేక ప్రైవేటుపరం చేస్తున్నారని దుయ్యబట్టారు. దానివల్ల పేదలకు వైద్య విద్య దూరమవుతుందని, భవిష్యత్తులో ప్రజారోగ్యానికి భరోసా ఉండదన్నారు. చంద్రబాబు సకాలంలో బిల్లులు చెల్లించకుండా ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో నకిలీ మద్యం ఏరులై పారుతోందని, కూటమి ప్రభుత్వం ప్రజల ప్రాణాలతో ఆటలాడుకుంటుందని వేణు విమర్శించారు. రూ.99 విలువైన క్వార్టర్ మద్యాన్ని రూ.130కు విక్రయిస్తూ పేదలను దోచుకుంటున్నారన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటకరణను అడ్డుకో వడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలన్నారు. సంతకాలు సేకరించిన తర్వాత వాటిని గవర్నర్ కిసమర్పిస్తామన్నారు. అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి



సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం దోపిడీకి రాష్ట్రంలో వైద్యం, విద్యతో పాటు అన్ని రంగాలూ కుదేలు అయ్యాయన్నారు. మెడికల్ కళాశాల లను ప్రైవేటీకరణ చేయాలనే కూటమి ప్రభుత్వ దుర్మార్గపు ఆలోచనను తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు సత్తి రామకృష్ణారెడ్డి(రాంబాబు)(అనపర్తి మండల వైయస్ఆర్‌సీపీ కన్వీనర్, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్) ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సబ్బె ళ్ల కృష్ణా రెడ్డి,గుడాల ధనలక్ష్మి వెంకట్రావు(సర్పంచ్), సత్తి గీతావరలక్ష్మి వెంకటరెడ్డి(జడ్పీటీసీ) సత్తి సూరారెడ్డి (ఉప సర్పంచ్), సత్తి కనకా రెడ్డి (ఎంపీటీసీ సభ్యులు), సత్తి వెంకటరెడ్డి, మండ స్వామిచంద్రారెడ్డి (చందు) (గ్రామ శాఖ అధ్యక్షులు), మేడపాటి గంగిరెడ్డి (మాజీ సర్పంచ్), సత్తి అమ్మిరెడ్డి (దొరబాబు), సత్తి రామారెడ్డి(జిల్లా పరిషత్ మాజీ ప్రతిపక్ష నేత), తమలంపూడి ఆదిరెడ్డి, గుడాల మాచరరావు, పంచాయతీ వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు, వైయస్ఆర్‌సీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ చీరాల కార్యక్రమం లో పాల్గొన్న మద్దులూరి మాల కొండయ్య






**చీరాల క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ రత్నం:** కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన “స్వర్ణ ఆంధ్ర%–%స్వచ్ఛ ఆంధ్ర” కార్యక్రమంలో ప్రజలందరూ చురుకుగా పాల్గొని పరిశుభ్రమైన రాష్ట్ర నిర్మాణానికి కృషి చేయాలని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పిలుపునిచ్చారు.

శనివారం స్థానిక యన్.ఆర్. అండ్ పి.యమ్. బాయ్స్ హైస్కూల్ ప్రాంగణంలో పురపాలక సంఘం మరియు జి.యస్.డబ్ల్యూ.ఎస్. డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలకొండయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, ప్రతినెల ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నదని, ప్రతి ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు.

చెత్తాచెదారం తొలగించడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, పర్యావరణాన్ని పరిరక్షించడం ద్వారా రాష్ట్రాన్ని స్వచ్ఛమైన, సుస్థిరమైన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. మన పరిసరాల పరిశుభ్రతతో పాటు మన ఆలోచనలు, మన కర్తవ్యాలు కూడా స్వచ్ఛంగా ఉండాలని సూచించారు. ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, కమిషనర్ అబ్దుల్ రషీద్, మెప్మా సీఎంఎం కొండయ్య, కౌన్సిలర్లు, అధికారులు, కూటమి నాయకులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన “స్వర్ణ ఆంధ్ర%–%స్వచ్ఛ ఆంధ్ర” కార్యక్రమంలో ప్రజలందరూ చురుకుగా పాల్గొని పరిశుభ్రమైన రాష్ట్ర నిర్మాణానికి కృషి చేయాలని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పిలుపునిచ్చారు.

శనివారం స్థానిక యన్.ఆర్. అండ్ పి.యమ్. బాయ్స్ హైస్కూల్ ప్రాంగణంలో పురపాలక సంఘం మరియు జి.యస్.డబ్ల్యూ.ఎస్. డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలకొండయ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, ప్రతినెల ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నదని, ప్రతి ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు.

చెత్తాచెదారం తొలగించడం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, పర్యావరణాన్ని పరిరక్షించడం ద్వారా రాష్ట్రాన్ని స్వచ్ఛమైన, సుస్థిరమైన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. మన పరిసరాల పరిశుభ్రతతో పాటు మన ఆలోచనలు, మన కర్తవ్యాలు కూడా స్వచ్ఛంగా ఉండాలని సూచించారు. ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు, కమిషనర్ అబ్దుల్ రషీద్, మెప్మా సీఎంఎం కొండయ్య, కౌన్సిలర్లు, అధికారులు, కూటమి నాయకులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు నియోజకవర్గం :** నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయనిధి (సిఎంఆర్ఎఫ్) ద్వారా పేదలకు చేయూతనందిస్తూ ప్రభుత్వం అండగా నిలుస్తుందని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో 18వ విడత సిఎంఆర్ఎఫ్ చెక్కులను బాధితులకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబం కష్టకాలంలో ప్రభుత్వం అండగా నిలవాలనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహాయ నిధిని అందిస్తున్నారన్నారు.

వైద్య చికిత్సలు, ప్రమాదాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ఈ సాయం ఊరట కలిగిస్తోంది అని పేర్కొన్నారు.

పెదకూరపాడు నియోజకవర్గంలోని బెల్లంకొండ, అచ్చంపేట, క్రోసూరు, పెదకూరపాడు, అమరావతి మండలాలకు చెందిన 64 మంది లబ్ధిదారులకు రూ.51,43,718 విలువైన చెక్కులను ఆయన అందజేశారు.

ఇప్పటి వరకు మొత్తం 18 విడతలుగా 666 మందికి రూ.4 కోట్లు 99 లక్షలు 17 వేల 514 రూపాయల సిఎంఆర్ఎఫ్ సాయం అందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

ప్రతి పేదవాడి ఇంటి దాకా ప్రభుత్వం సహాయం చేరేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు.

సిఎంఆర్ఎఫ్ లాంటి పథకాలు ప్రజల జీవితాల్లో విశ్వాసాన్ని నింపుతున్నాయని,



ఇది గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ పరిపాలనకు నిదర్శనమన్నారు.

భవిష్యత్తులో కూడా మరిన్ని లబ్ధిదారులకు సాయం అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న మంత్రి రవికుమార్, కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**కొరిశపాడు: క్రైమ్ కౌంటర్ జిల్లా ప్రతినిధి సతీష్** మెదరమెట్ల, తమ్మవరం గ్రామంలో జరిగిన పలు కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ లు పాల్గొన్నారు. తొలుత వారు మేదరమెట్లలో స్థానిక గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రజలతో కలిసి రిలయన్స్ మార్ట్ వరకు ర్యాలీలో పాల్గొన్నారు. మంత్రి రవికుమార్ కలెక్టర్ వినోద్ కుమార్ తో కలిసి మొక్కలు నాటారు. మానవహారంలో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో పాల్గొని రవికుమార్ మాట్లాడారు. జిఎస్టి తగ్గింపు వలన పేద, మధ్యతరగతి కుటుంబాలు ప్రజలు ఎంతో లాభపడ్డారని అన్నారు. కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ మాట్లాడుతూ జీఎస్టీ తగ్గింపు అన్ని వర్గాల ప్రజలకి మేలు కలిగిందని తెలిపారు. అనంతరం తమ్మవరం గ్రామంలో కోటి 44 లక్షల రూపాయలతో నిర్మించిన బిటి రోడ్లు ను మంత్రి, కలెక్టర్ ప్రారంభించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాలలో అభివృద్ధి పరిగెడుతుందని మంత్రి చెప్పారు. గత ప్రభుత్వం హయాంలో రోడ్లు అస్తవ్యస్తంగా మారాయని రవికుమార్ విమర్శించారు. రాబోయే రోజుల్లో గ్రామాలలో అభివృద్ధి మరింత మెరుగు పడుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# పెదకూరపాడు మండల రైతులు పక్షాన ఎమ్మెల్యేను కలిసిన 75 తాళ్లూరు సొసైటీ చైర్పర్సన్ రత్నకుమార్



**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** పెదకూరపాడు మండలంలో రైతులకు యూరియా కొరత లేకుండా అందరికీ మండల వ్యాప్తంగా అందుబాటులో ఉంచామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు 75 తాళ్లూరు సొసైటీ చైర్పర్సన్ రత్న కుమార్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సానుకూలంగా స్పందించారు అర్హత ఉన్న రైతులకి ఇంటి వద్దకే వెళ్లి సొసైటీ ద్వారా రుణాలు అందిస్తున్నట్లు రత్న మాట్లాడారు యూరియా పై అపోహలు వద్దని అన్ని గ్రామాలలో రైతు భరోసా కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉంచుతామని రత్నకుమార్ తెలిపారు ఇప్పటివరకు మండలానికి వచ్చిన యూరియా పట్ల రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు

# కలెక్టర్ గారికి వినతిపత్రం అందజేసిన వైసిపి నాయకులు





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పల్నాడు జిల్లా :** తురకపాలెం గ్రామంలో 46 పైచిలుకు మరణాలపై గుంటూరు కలెక్టర్ ని కలిసి వినత పత్రం అందించిన వైయస్ఆర్సీపీ నాయకులు
అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తడాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి మాట్లాడుతూతురకపాలెం గ్రామంలో 46 మంది పైచిలుకు మరణించిన పట్టించుకోని ప్రభుత్వం
నాలుగు నెలలు గడిచిన తూతూ మంత్రంగా పై పైన పరీక్షల నిర్వహిస్తున్నారే గాని వ్యాధి నిర్ధారణ చేసి చికిత్స అందించడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని ఇక ముందు అయినా గ్రామంలో ఒక క్లినిక్ ఏర్పాటు చేసి స్పెషలిస్ట్ డాక్టర్లను నియమించి వైద్యం అందించాలని మరణించిన వారికి నష్టపరిహారం చెల్లించాలని అలాగే అవయవాలు చెడిపోయి వైద్యం చేయించుకోవడానికి ఇబ్బంది పడుతున్న వారికి ప్రభుత్వమే బాధ్యత వహించి మెరుగైన వైద్యం అందించాలని నష్టపరిహారం ఇవ్వాలని గ్రామంలో సురక్షిత మంచినీరును అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మాజీ మంత్రి అంబటి రాంబాబు , రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి , గుంటూరు పల్నాడు జిల్లాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి , ఎమ్మెల్సీ చంద్రగిరి యేసురత్నం , మాజీ హోమ్ మినిస్టర్ సుచరిత , మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి , తాడికొండ నియోజకవర్గ ఇన్చార్జి బాలవజ్రాబాబు , పత్తిపాడు నియోజకవర్గ ఇన్చార్జి బలసాని కిరణ్ కుమార్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్య ద్వారానే ఉన్నత శిఖరాలు సాధ్యం దుర్గిలో బాలబాట కార్యక్రమం నిర్వహణ ఎమ్మార్వో కరుణ కుమార్




**క్రైమ్ కౌంటర్ న్యూస్ దుర్గి పులిమేల మాణిక్యం.** విద్య ద్వారానే ఉన్నత శిఖరాలు సాధ్యమని దుర్గి ఎమ్మార్వో కరుణకుమార్ అన్నారు.కేంద్రంలో కార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో బాలబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.దుర్గి మండల ఏరియా కోఆర్డినేటర్ కుక్కమూడి ప్రమీల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎమ్మార్వో కరుణ కుమార్ ఎంపీడీవో సుగుణ కార్డ్స్ సంస్థ ప్రతినిధులు దళిత బహుజన సేవా సంఘ రాష్ట్ర అధ్యక్షులు ప్రసాద్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి కోసం కాట్ సంస్థ ఎనలేని కృషి చేస్తుందన్నారు. విద్యార్థులకు ఆటపాటల ద్వారా విద్యను అందించడం పరిశు భ్రత సమాజంపై అవగాహన వంటి అంశాలను బోధిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు వ్యక్తులు పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో కార్డ్స్ సంస్థ నర్సంపేట డిప్యూటీ డైరెక్టర్ సుబ్బారావు రీజినల్ కోఆర్డినేటర్ ప్రసాదు పలువురు డివోలు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సీపీ సోషల్ మీడియా పల్నాడు జిల్లా ఉపాధ్యక్షునిగా జక్కిరెడ్డి. నాగిరెడ్డి నియామకం

## ఆదేశాలు జారీ చేసిన పార్టీ కేంద్ర కార్యాలయం



**క్రైం కౌంటర్ కారంపూడి** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా పల్నాడు జిల్లా ఉపాధ్యక్షునిగా మాచర్ల నియోజకవర్గం కారంపూడి మండలం కాచవరం గ్రామానికి చెందిన జక్కిరెడ్డి. నాగిరెడ్డి ని నియామస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. జక్కిరెడ్డి. నాగిరెడ్డి మొదటి నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వీరవిధేయునిగా పనిచేస్తూ మాచర్ల మాజీ ఎమ్మెల్యే, పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షులు పిన్నెల్లి. రామకృష్ణరెడ్డికి జక్కిరెడ్డి. నాగిరెడ్డి అత్యంత సన్నిహితుడు ప్రస్తుతం నాగిరెడ్డి గత ఐదు సంవత్సరాలనుండి కారంపూడి మండల సోషల్ మీడియా కన్వీనర్ గా పనిచేస్తూ మాచర్ల నియోజకవర్గంలో ముఖ్యంగా కారంపూడి మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతనికి జక్కిరెడ్డి. నాగిరెడ్డి ఎనలేని కృషిచేశారు. ఈ నేపథ్యంలోనే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి నాగిరెడ్డి అందిస్తున్న సేవలను గుర్తించిన మాచర్ల అధిష్టానం ఆయనను జిల్లా ఉపాధ్యక్షునిగా నియమించాలని స్వయంగా పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి అధిష్టానానికి సిఫార్సు చేశారు. పిన్నెల్లి సిఫార్సును అమోదించిన పార్టీ కేంద్ర కమిటీ సోషల్ మీడియా వింగ్ పల్నాడు జిల్లా ఉపాధ్యక్షునిగా నియమించింది. తన నియామకానికి సహకరించిన మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి, వైఎస్ఆర్సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొమ్మిరెడ్డి. ఎర్రగురువారెడ్డి కి ఈ సందర్భంగా నాగిరెడ్డి ధన్యవాదములు తెలిపారు. నాగిరెడ్డి నియామకం పట్ల పల్నాడు జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు కొమ్ము. చంద్రశేఖర్, యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి బైరెడ్డి. బసివిరెడ్డి, మండల యువజన విభాగం అధ్యక్షులు చిలుకూరి. చంద్రశేఖర్ రెడ్డి, కారంపూడి పట్టణ అధ్యక్షులు బొమ్మిన. అల్లయ్య, బూత్ కమిటీ మండల అధ్యక్షులు కోట. శివరెడ్డి, నియోజకవర్గ ప్రచార విభాగం అధ్యక్షులు అన్నపరెడ్డి. పుల్లారెడ్డి, మేధావుల విభాగం నియోజకవర్గ అధ్యక్షులు జడ్డా. కోటిరెడ్డి, వాలంటీర్స్ విభాగం నియోజకవర్గ అధ్యక్షులు టి. వెంకటరామిరెడ్డి, వైసీపీ నాయకులు వంకాయలపాటి. పిచ్చయ్య, మండల యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కొమెర. అంకారావు, తదితర వైసీపీ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ బిషప్ కౌన్సిల్- బిషప్ జయ ప్రకాష్



**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి:** ఆంధ్రప్రదేశ్ బిషప్స్ కౌన్సిల్ తరపున. పున్నమి ఘాటు విజయవాడ జరిగిన శిఖరాగ్ర సమావేశంలో.పల్నాడు జిల్లా ప్రెసిడెంట్ గా %ఽ%ఏ. పి. స్టేట్ చీఫ్ అడ్వైజర్ గా. నియమించబడిన. బిషప్ :డా! జయప్రకాష్ గంజికుంట.( పిడుగురాళ్ల ) నియమించిన.ఏ.పి. బి. సి. స్టేట్ కమిటీ వారికి. ముఖ్యంగా. ఏ.పి.బి.సి. స్టేట్ ప్రెసిడెంట్. నాయకులు.బిషప్ :డా!. ఎజ్జల బాలరాజు కి. పల్నాడు జిల్లా కార్యవర్గ కమిటీ సభ్యులందరు. హృదయపూర్వకమైన శుభ వందనాలు తెలియజేశారు స్టేట్ కమిటీ ద్వారా దేవుడు మాకు కల్పించిన ఈ అవకాశమును బట్టి దేవునికి కృతజ్ఞతలు తెలియజేసారు. మరియు పల్నాడు జిల్లా కార్యవర్గ కమిటీనికూడా ఎన్నిక చేసి వారిని కూడా నియమించినందుకు. బిషప్: జయప్రకాష్ గారు పల్నాడు జిల్లా కమిటీ ద్వారా స్టేట్ కమిటీకి. అభినందనలు తెలియ పరిచారు ఈ కార్యక్రమంలో స్టేట్ కమిటీ వారు.అన్ని జిల్లాల ప్రెసిడెంట్లు.కమిటీలు వారు పాల్గొన్నారు. ముఖ్య అతిథులు కూడా పాల్గొన్నారు. కౌన్సిల్ యొక్క ముఖ్య ఉద్దేశాలను తెలియపరిచి అందరం ఐక్యతగా ముందుకి సాగిపోవాలని సూచించారు. పల్నాడు జిల్లా నియమించబడిన కమిటీ. పాల్గొన్నవారు. హోనర్బల్ చీప్ అడ్వైజర్. ఫాదర్: బెల్లంకొండ ఇన్నయ్య. వర్కింగ్ ప్రెసిడెంట్. బిషప్ : పిల్లి రత్నం వైస్ ప్రెసిడెంట్. బిషప్ : పేరం సుందర రావు. జనరల్ సెక్రటరీ. బిషప్ : కంతేటి రమేష్. ట్రెజరరి. బిషప్ : అక్కుల సువర్ణ రాజు. రీజనల్ కోఆర్డినేటర్ గా. బిషప్.కె. ఏలియా. రాజేష్. పెద్దలుగా పాల్గొన్నవారు.జి.ప్రకాష్. వడ్లమూడి శ్రీనివాసరావు.కూనాల మోజెష్. డేవిడ్. బాబురావు. తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమము దేవునికి మహిమ కరముగా జరిగినది.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచండి జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా.





**క్రైం కౌంటర్ న్యూస్ మాచర్ల, పులిమెల మాణిక్యం.** పల్నాడు జిల్లా,మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధికారులను ఆదేశించారు.
శనివారం మాచర్ల ప్రభుత్వాసుపత్రిని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలో వైద్య సేవలు,సిబ్బంది ప్రవర్తన గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. రోగం వచ్చిన ప్రతి వ్యక్తికీ మొదట ప్రభుత్వ ఆసుపత్రి గుర్తుకు వచ్చేలా సిబ్బంది పని తీరు ఉండాలన్నారు.

# దటీజ్ చంద్రబాబు మాటంటే మాటే





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరావు** అల్లుళ్ల అశోక్, ప్రవీణ్ కు ఉపాధి పరికరాలు అందించిన ఎమ్మెల్యే శ్రావణ్ : క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు తాడికొండ నియోజకవర్గం : తాడికొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో అలింకో సంస్థ వారిచే ఎంపిక కాబడిన దివ్యాంగులకు ఆసరా పరికరములు,మరియు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పి ఫోర్ లో గుర్తింపబడిన పొన్నేకల్లు గ్రామానికి చెందిన క్రైమ్ కౌంటర్ దినపత్రిక నియోజకవర్గ ఇన్చార్జి బొంత కోటేశ్వరరావు అల్లుళ్లు, సంకురు అశోక్ మేరీ, ప్రవీణ్ లకు రెండు కుటుంబాల వారి ఉపాధికి కావలసిన పరికరాలు అందిస్తానని మాట ఇచ్చారు మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రిగా ప్రజల హృదయాలలో లబ్ధిదారుల హృదయాలలో చోటు సంపాదించుకున్నారు శనివారం తాడికొండ శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ చేతుల మీదుగా ఈ పరికరాలు పంపిణీ చేసారు నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన మాట తప్పని చంద్రబాబుకు నీరాజనాలు పడుతున్నారు లబ్ధి పొందిన అశోక్ మేరీ ప్రవీణ్ చంద్రబాబు గారికి, కూటమి ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యే శ్రవణ్ కుమార్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తాడికొండ నియోజకవర్గం బిజెపి కన్వీనర్ కంతేటి బ్రహ్మయ్య కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# అందరి భాగస్వామ్యంతోనే స్వర్ణాంధ్ర సాధన

ప్రధానోపాధ్యాయిని కేజీయా రాణి సూచించారు. పాఠశాలలో స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు పరిసరాలను పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవికుమార్, టి.వెంకటరామిరెడ్డి, కిరణ్మయి, వెంకటయ్య, శాస్త్రి పాల్గొన్నారు.
కొనకనమిట్ల : స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తహసీల్దార్ ఆవుల సురేష్ కోరారు. అనంతరం కార్యాలయానికి వచ్చిన ప్రజలు, సిబ్బందితో స్వచ్ఛాంధ్ర ప్రతిజ చేయించారు. కార్యక్రమంలో ఏవో ప్రకాషరావు, డీటీ అరుణ, ఆర్ఐ శ్రీనివాసరావు, పలువురు విఆర్వోలు, ప్రజలు పాల్గొన్నారు.
రాచర్ల : స్వర్ణాంధ్ర కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని ఎంపీడీవో ఎస్ వెంకటరామిరెడ్డి అన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన జాతీయ కాలుష్య నివారణ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మండలంలోని సోమిదేవిపల్లిలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. నాయకులు అధికారులతో కలిసి స్వర్ణాంధ్ర సాధనకు తమ వంతు కృషిచేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన సచివాలయాన్ని తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో వెంకటేష్, పంచాయితీ కార్యదర్శి వైఎన్జి రంగనాయకులు, ఉపాధి హామీ ఈసీ జె నాగేశ్వరరావు, స్థానిక నాయకులు బి నాగేశ్వర్ రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, ఆర్ రమణ, సచివాలయ సిబ్బంది, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు. కంభం : స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం తహసీల్దార్ కిరణ్ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీని నిర్వహించారు. విద్యార్థులు, అధికారులతో కలిసి కందులాపురం సెంటర్ నుంచి కార్యాలయాల వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించి వాయు కాలుష్య నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఈవో అబ్దుల్ సత్తార్, ఈవోఆర్డీ విజయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఎర్రగొండపాలెం : పరిసరాలు శుభ్రంగా ఉన్నప్పుడే అందరూ ఆరోగ్యంగా ఉంటారని ఏఎంసీ చైర్మన్ చేకూరి సుబ్బారావు అన్నారు. శనివారం స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర ర్యాలీలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పీ రామసుబ్బయ్య, టీడీపీ మండల నాయకులు చిట్యాల వెంగళరెడ్డి, కంచర్ల సత్యనారాయణగౌడ్, తోట మహేష్, కొత్తమాసు సుబ్రమణ్యం, చేదూరి కిశోర్, మండల పరిషత్, సచివాలయం ఉద్యోగులు, టీడీపీ, జనసేన నాయకులు ర్యాలీలో పాల్గొన్నారు. పెద్ద దోర్నాల : మొక్కల పెంపకంతోనే కాలుష్య నివారణ సాధ్యమని ఎంపీడీవో నాసర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల అధికారులు, నాయకులు శనివారం పంచాయతీ కార్యాలయం నుంచి నటరాజ్ కూడలి వరకు స్వచ్ఛాంధ్రపై సైకిలు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మల్లికార్జున నాయుడు, ఎంఈవో మస్తాన్ నాయక్, సర్పంచ్ చిత్తూరి హారిక, సొసైటీ అధ్యక్షుడు బట్టు సుధాకర్‌రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు షేక్ మాబు, నాయకులు దొడ్డా శేషాద్రి, చంటి, చెంచయ్య, షేక్ మౌలాలి పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అందుబాటులో ఎమ్మెల్యే భాష్యం





**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ :** నియోజకవర్గ కార్యాలయంలో ప్రజలకు, నాయకులకు మరియు కార్యకర్తలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు తెలుసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించారు పెదకూరపాడు నియోజకవర్గ శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్

# పీహెచ్సీలో స్వర్ణ ఆంధ్రబిస్వచ్ఛ ఆంధ్ర




**క్రైమ్ కౌంటర్ కోటేశ్వరరావు క్రోసూరు న్యూస్ :** పల్నాడు జిల్లా కోసూరు మండలం క్రోసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో శనివారం స్వర్ణ ఆంధ్ర బిస్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సిబ్బంది ప్రతిజ్ఞ చేపట్టారు. ఈనెల కాన్సెప్ట్ అయినటువంటి "క్లీన్ ఎయిర్ బిశుభ్రమైన గాలి" అనే అంశంపై వైద్యాధికారిని జాఫ్రీన్ మాట్లాడుతూ గాలి కాలుష్యం తగ్గితే ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు ఊపిరితిత్తుల వ్యాధులు తగ్గుతాయి అన్నారు చెట్ల పెంపుతో ఆక్సిజన్ స్థాయి పెరుగుతుందని పేర్కొన్నారూ . ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ మాట్లాడుతూ గాలి మన జీవనాధారం అని వాహనాలు, పరిశ్రమల వల్ల గాలి నాణ్యత తగ్గుతుందన్నారు కాబట్టి మనందరం కలిసి పనిచేయాలని పేర్కొన్నారు."స్వచ్ఛ గాలి బిఆరోగ్య ఆంధ్ర"అనే ధ్యేయంతో ప్రతి కుటుంబం చెట్లు నాటాలని, ప్రతి పౌరుడు వాహన వాడకాన్ని తగ్గించాలని, ప్రతి విద్యార్థి ఒక వృక్షాన్ని సంరక్షించాలని ఆయన పేర్కొన్నారు స్వచ్ఛ గాలిబిస్వర్ణ జీవితం! "స్వచ్ఛ ఆంధ్రబిస్వర్ణ ఆంధ్ర" అన్నారు.

**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి:**
బొల్లాపల్లి మండలం కనుమలచెరువు గ్రామపంచాయతీలో గత 25/ 8/ 2025 వ తేదీన గ్రామం నుండి కనిపించకుండా వెళ్లిపోయిన కందుకూరి మరియకుమారి,కందుకూరి అనురాధ,కందుకూరి ప్రభు కుమార్ లను బొల్లాపల్లి ఎస్సై షామీర్ భాష మరియు తమ సిబ్బందితో 17 /10/ 2025 న వారి ఆచూకీ తెలుసుకొని వారిని బొల్లాపల్లి పోలీస్ స్టేషన్ కీ తీసుకువచ్చి వారిని విచారించి సంబంధిత కుటుంబీకులకు అప్పగించడమైనది. కుటుంబ సభ్యులు ఈ విషయమై ఎస్సై షామీర్ భాష కి కి కృతజ్ఞతలు తెలియజేశారు.







**క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి %దీ=% బి ఆర్ గవాయి మీద జరిగిన అనాగరిక దాడినీ నిరసిస్తూ అరుంధతి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. తదుపరి బొల్లాపల్లి %వీ=ూ% యం ఆర్ ఓ కి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఈ సంఘం అధ్యక్షులు దాసరి కోటేశ్వరావు మాట్లాడుతూ భారతదేశంలో పలు రాష్ట్రాలలో దళితులపై జరుగుతున్న భౌతిక దాడులను ఖండిస్తూ భారతదేశ అత్యున్నత న్యాయస్థానంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయి మీద జరిగిన దాడిని నిరసిస్తూ దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శిఖా రామయ్య, పత్రా లింగయ్య, కడియం మరియబాబు, పత్రా రాంబాబు, శికా కోటేశ్వరరావు, ధూపాటి బాబు, మన్నం వెంకయ్య, సికా సాగర్ బాబు, శిఖా బాలయ్య, గుజ్జర్లపూడి నాగరాజు, మాచర్ల అప్పయ్య, గోకనకొండ రాజు, మనం వెంకయ్య, మన్నం నరసింహయ్య తదితరులు పాల్గొన్నారు...

# వాడరేవు, రామాపురం బీచ్‌లలో భద్రతా చర్యలు కట్టుదిట్టం

## రివేరా రిసార్ట్స్‌లో అధికారులతో చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య సమీక్ష సమావేశం

**చీరాల, అక్టోబర్ 18:క్రైమ్ కౌంటర్ రిపోర్టర్ రత్నం :**కార్తిక మాసం సందర్భంగా వాడరేవు, రామాపురం బీచ్‌లకు సముద్ర స్నానాల కోసం భారీ సంఖ్యలో భక్తులు, యాత్రికులు తరలివచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉ ంచుకొని తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య గారు అధికారులను ఆదేశించారు.
రివేరా రిసార్ట్స్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ు సముద్ర స్నానాలకు వచ్చే యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అలలు తీవ్రంగా ఉన్న సమయంలో యాత్రికులు లోపలికి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మెరైన్ పోలీసులు నిరంతర పర్యవేక్షణ (పెట్రోలింగ్) నిర్వహించాలన్నారు.
ఇటీవలి కాలంలో సముద్రంలో స్నానం చేయడానికి వచ్చిన కొందరు పర్యాటకులు లోతైన ప్రాంతాలకు వెళ్లి ప్రమాదాలకు గురైన ఘటనలను గుర్తు చేస్తూ, ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.
అలాగే, బీచ్‌ల పరిసరాల్లో ఎలాంటి అసాంఘీక కార్యక్రమాలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు శాఖను ఆదేశించారు. స్నానాలు చేస్తున్న వారిని నిత్యం గమనిస్తూ, ఏదైనా సమస్య తలెత్తితే వెంటనే స్పందించేందుకు పోలీసు, మెరైన్, గజఈత గాళ్లు సిద్ధంగా ఉ ండాలని సూచించారు.
ఈ సమావేశంలో చీరాల ఆర్డిఓ గారు, డి.ఎస్.పి గారు, చీరాల మున్సిపల్ చైర్మన్ గారు, వేటపాలెం %వీ =ూ%,ఇతర అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





Printed by katikala Vara Prasad. Published by katikala Vara Prasad. Owned by katikala Vara Prasad. Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006.published at D.no465 Le out no2 .Dodleru Road.Ysr Jagananna colony.Krosuru. Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/25/A2478. Ph:9849707349 . email:kvp6858@gmail.com.